రంగారెడ్డి I వికారాబాద్ I మేడ్చల్
వార్త



## లాటరీ రిజర్వేషన్లపై ఆశావహుల అసంతృప్తి

**-రోస్టర్ విధానాన్ని ఈసీ విస్మరించిందని విమర్శలు**

**యాచారం, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :** ఎన్నో ఆశలతో గెలుపే లక్ష్యంగా ఉన్నత శిఖరాలను అధిరోహిస్తామని అనుకున్న ఆశావాహులకు రిజర్వేషన్లు లేకపోవడంతో తీవ్ర అసంతృప్తికి గురైనారు. రిజర్వేషన్ల ప్రక్రియలో రోస్టర్ విధానాన్ని పాటించకపోవడంతో ఎంతో కాలంగా వేచి ఉన్న వారికి రిజర్వేషన్లు అనుకూలించక పోవడంతో తీవ్ర ఆసంతృప్తి లోనైనారు. యాచారం మండలం కురుమిద్దగ లాంటి పెద్ద గ్రామ పంచాయతీకి స్వతంత్రం వచ్చి 78 సంవత్సరలైన నేటికీ ఆ గ్రామంలో దళితులు సర్పంచ్ కాలేకపోయారు. రోస్టర్ పాటించకపోవడం వల్లే అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏళ్ల తరబడి రాజకీయం చేస్తున్న వారికి అవకాశం రాకపోవడంతో వారి ఆశలన్నీ అడియాశలు అయ్యాయి. కొంతమంది జీవితమే రాజకీయ భావించి సర్వసం కోల్పోయి ఆస్తులు అమ్ముకొని ప్రజలకు సేవలందిస్తున్న వారు కూడా అందులో ఉన్నారని పలువురు పేర్కొంటున్నారు. రోస్టర్‌ను విస్మరించడంతో సామాజిక వర్గాలకు రాజకీయమే జీవితం అనుకున్న వారికి తీవ్ర నష్టం వాటిల్లింది. రోస్టర్ అంటే అందులో ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి మారినప్పుడు గతంలో ఉన్న ఈ కొనసాగింపు కాకుండా మార్పు వస్తుందని భావించిన రాక పోవడంతో ఊహించిన వారందరికీ ఆశాభంగం అయింది. లాటరీ పద్ధతి అనేది కొత్తగా ఉందని అందులో ప్రామాణికత లేకపోవడం జరిగిందని తీవ్ర అసంతృప్తితో కొందరు ఆశావాహులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని గ్రామాలలో 20 ఏళ్లుగా రాణి రిజర్వేషన్లు ఉన్నాయని ఈసారి తప్పక వస్తుందని భావించారు. నేడు రాజకీయ పరిస్థితులన్నీ భిన్నంగా మారుతున్నాయి. రాజకీయ నాయకులు సంప్రదాయాలు ఆర్థిక లావాదేవీలుగా మారుతున్నాయని నీతి నిజాయితీ నైతికతకు దూరమైతున్నాయని అంటున్నారు.



# పండుగ పూటా పస్తులేనా?

**ఆరు నెలలుగా రేషన్ కమీషన్ లేదు**
**అప్పు చేసి డిపోలు నడుపుతున్నాం**
**తనిఖీల పేరుతో అధికారులు వేధిస్తున్నారు**
**5వేల రూపాయల గౌరవవేతనం, కమిషన్ హామీ అమలు చేయాలి**
**కలెక్టరేట్ వద్ద రేషన్‌డీలర్ల ఆందోళన**



నిరసన వ్యక్తంచేస్తున్న రేషన్ డీలర్లు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :** మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద రేషన్ డీలర్లు తమకు గత 6నెలల నుంచి కమిషన్ అందటం లేదని ప్రభుత్వం స్పందించి వెంటనే బకాయిలుగ ఉన్న కమిషన్ అందజేయాలని డిమాండ్ చేస్తూ వారు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌కు జిల్లాలోని రేషన్‌డీలర్లు తరలివచ్చారు. తమకు రావలసిన ఆరు నెలల కమిషన్ వెంటనే ఇవ్వాలని ప్రజా వాణిలో జిల్లా అదనపు కలెక్టర్‌కు వారు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రేషన్‌డీలర్లు పలువురు మాట్లాడుతూ గత ఏప్రిల్ నెల నుంచి రేషన్‌షాపులకు సంబంధించి డీలర్లకు కమిషన్ ఇవ్వలేదని అన్నారు. ప్రభుత్వ డీలర్ల సమస్యలను పరిష్కరించటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి మంచి పేరు తీసుకరావటానికి మిగతా 2లో



మేడ్చల్ కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్లు రాదికగుప్తా, విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ

ఏడాదిగా అడుగుతున్నాం

# అయినా దిక్కులేదు!

**ఉద్దెమర్రి చెక్‌డ్యామ్ సమస్యపై ప్రజావాణిలో రైతుల నిరసన**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో 58 ఫిర్యాదులు అందినట్లు మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్‌రెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులను వారు డిఆర్ఓ హరిప్రియతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను సంబంధిత అధికారులు పరిశీలించి వెంటనే వాటిని పరిష్కరించటానికి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అయితే మిగతా 2లో



## కార్మికుల డిస్పెన్సరీకి గ్రహణం

**తాండూరులో ఏర్పాటుకు ప్రతిపాదన**
**తాత్కాలికంగా పాత మున్సిపల్ కార్యాలయం ఎంపిక**
**శాశ్వత భవనానికి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు పరిసరాలలో స్థలం సిద్ధం**
**యేడాది దాటినా కార్యరూపం దాల్చని ఈఎస్ఐ**

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** నాలుగు దశాబ్దాల ఈఎస్ఐ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన కలగానే మిగిలిపోతోంది. నిరుడు ఓ కొలిక్కి వస్తుందని భావించినా ఇప్పటికీ దిక్కుమొక్కూ లేని విధంగా తయారైంది. యేడాది క్రితం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తాండూరులో ఈఎస్ఐ డిస్పెన్సరీ ఏర్పాటుకు అధికారులను పురమాయించాయి. కార్మికులు అధికంగా ఉండే తాండూరు ప్రాంతం ఈఎస్ఐకి అనుకూలంగా భావించి పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయాన్ని ఎంపిక చేశారు. కేంద్ర ప్రభుత్వం వద్ద ఈఎస్ఐ ఏర్పాటుకు సరిపడా నిధులు ఉన్నందున ఉన్నతాధికారులు వేగం పెంచారు. పట్టణంలోని బవవణ్నకట్ట వద్ద గల ఖాళీగా ఉన్న బాలిక వసతిగృహం భవనాన్ని కూడా అధికారులు పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున భూసేకరణకు సబ్‌కలెక్టర్ స్థాయి అధికారి నాగేశ్, ఈఎస్ఐ డిప్యూటీ డైరెక్టర్ మహేష్‌కుమార్, ఫైనాన్స్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ లాల్‌సింగ్, ఈఎస్ఐ డాక్టర్ కార్తీక్, ఇంజనీరింగ్ విభాగం జేఈ శంకరయ్య పర్యవేక్షించి పాత మున్సిపల్ భవనం అనుకూలమని నివేదించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి, ఇటు బస్‌స్టేషన్, రైల్వేస్టేషన్‌కు చేరువలో ఉన్నందున మిగతా 2లో



# గెలుపు గుర్రాల కోసం వేట

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్డ్ విడుదల కావడంతో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఒక్కసారిగా ఎన్నికల హడావిడిలో నిమగ్నమయ్యారు. తమ పార్టీ తరపున అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో చకచక ఏర్పాట్లు చేసుకుంటున్నారు. జిల్లాలో బలమైన రాజకీయ పార్టీలు అయిన కాంగ్రెస్, బిజెపి, బిఆర్‌ఎస్‌తోపాటు ఇతర వామపక్ష పార్టీలు కూడా ఈసారి తమకు బలమున్న మండలాలు, గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల పోరులో అభ్యర్థులను నిలబెట్టడానికి శ్రీకారం చుడుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలకు సోమవారం ఉదయం షెడ్యూల్డ్ విడుదల కావడంతో హుటాహుటీగా ప్రధాన నియోజకవర్గాలు, మండల కేంద్రాల్లో ముఖ్య నేతలతో అభ్యర్థుల ఎంపికపై చర్చలు జరిపారు. బలమైన అభ్యర్థుల ఎంపికకోసం కార్యచరణ రూపొందించడంలో పార్టీల నాయకులు బిజీబిజీగా ఉన్నారు. బిఆర్‌ఎస్, కాంగ్రెస్, బిజెపిల నుంచి మరో రెండు మూడు రోజుల్లో అభ్యర్థుల ఎంపిక జాబితాను పార్టీ ముఖ్యనేతలకు అందించడానికి నివేదికలు సిద్ధం చేస్తున్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికి జిల్లాలు, మండలాలు, గ్రామాల వారీగా జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచులు వార్డు సభ్యులకు రిజర్వేషన్లు సైతం ఖరారు చేస్తూ తుది జాబితాను కూడా విడుదల చేయడంతో జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల హడావిడీ సందడి ఒక్కసారిగా ప్రారంభమైంది. రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ల ప్రకారం జిల్లాలో అత్యధిక శాతం జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచులు, వార్డు సభ్యులకు పోటీ చేయటానికి బీసీ నేతలు ఆశలు పెట్టుకున్నారు. అయితే అత్యధిక స్థానాలు మహిళలకు రావడంతో కొంత నిరుత్సాహం కనిపించింది.

ఇక ప్రధాన పార్టీల నాయకులు బీసీలకు అత్యధిక రిజర్వేషన్లు రావడంతో మండలాలు, గ్రామాల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీల అభ్యర్థుల కోసం బీసీలలోని సామాజిక వర్గాల్లోని బలమైన అభ్యర్థుల కోసం అన్వేషణ ప్రారంభించారు. జిల్లాలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు జిల్లా జడ్పీ స్థానంతో పాటు జడ్పీటీసీ, ఎంపీటీసీలను కైవసం చేసుకోవడానికి కార్యచరణ రూపొందిస్తున్నాయి. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక శాతం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు విజయకేతనం ఎగురవేయగా.. జిల్లా పరిషత్ సైతం బీఆర్ఎస్ ఖాతాలోకే వెళ్లింది. ఈసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తొలిసారిగా స్థానిక సంస్థలకు ఎన్నికల షెడ్యూల్డ్ వెలువడడంతో అధికార కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకుని జిల్లా పరిషత్, ఎంపీపీలు, జడ్పీటీసీలను కైవసం చేసుకుంటుందా లేదా తిరిగి బీఆర్ఎస్ పార్టీ పాగా వేస్తుందా? బీజేపీ జిల్లాలో తమ ప్రభావం కొనసాగిస్తుందా అనేదానిపై రాజకీయ విశ్లేషకులు లెక్కలు వేసుకుంటున్నారు.

**స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలతో జిల్లాలో రాజకీయ వేడి**
**అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో ప్రధాన రాజకీయ పక్షాల నేతలు బిజీ**
**మూడు రోజుల్లో అధిష్టానానికి తుది నివేదికలు**
**గత ఎన్నికల్లో అత్యధికంగా పాగా వేసిన గులాబీ దండు**
**అన్నింటిలోనూ పట్టు సాధించటానికి హస్తం నేతల పావులు**
**తమ బలాన్ని నిరూపించుకోవటానికి కాషాయ దళం కసరత్తు**
**మేము సైతం సై అంటున్న కమ్యూనిస్టులు ?**

# చేవెళ్ల చుట్టూ జడ్పీ రాజకీయం

**- ఎస్సీ మహిళ కోటాలోకి చైర్‌పర్సన్ పీఠం**
**- చేవెళ్ల ఎస్‌సి రిజర్వుడు నియోజకవర్గంలోని మూడు జడ్పీటీసీ సెగ్మెంట్లే కీలకం**
**చేవెళ్ల నుంచి గెలిచే జడ్పీటీసీకే చైర్‌పర్సన్ పదవి?**
**-ఎమ్మెల్యే యాదయ్య ఆశీసుల కోసం కాంగ్రెస్ నేతల ప్రదక్షిణలు**
**-యాదయ్య, గడ్డం ప్రసాద్ అభిప్రాయానికే అధిష్టానం మొగ్గు**



**చేవెళ్ల, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగింది. ఎంపిటిసి జడ్‌పిటిసి గ్రామ పంచాయతీ ఎన్నికలకు ఈసీ షెడ్యూల్ ప్రకటించడంతో గ్రామాల్లో ఒక్కసారిగా ఎన్నికల వేడి ప్రారంభమైంది. ఎంపిటిసి, జడ్‌పిటిసి ఎన్నికలను రెండు విడతల్లో, గ్రామ పంచాయతీ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహించాలన్న నిర్ణయం అధికారికంగా వెలువడిన నేపథ్యంలో జిల్లాలో రాజకీయ పక్షాలు అప్రమత్తమయ్యాయి. కాంగ్రెస్ రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత తొలిసారిగా స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతుండటంతో మెజార్టీ స్థానాల్లో పట్టు సాధించటానికి ఆ పార్టీ అధిష్టానం క్యాడర్‌కు దిశానిర్దేశం చేసింది. దీంతోపాటు తమ పార్టీ నుంచి గెలుపు గుర్రాలను బరిలోకి దింపటానికి సన్నాహాలు మిగతా 2లో

## సిఎం ఇల్లు ముట్టడికి విఫలయత్నం

**కొడంగల్‌లో అంగన్‌వాడీల నిరసన బాట**
**అడ్డుకున్న పోలీసులు**
**అసభ్యంగా ప్రవర్తించారని సిఐటియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి ధ్వజం**



మాట్లాడుతున్న సిఐటియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**కొడంగల్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :** అంగన్‌వాడీ హక్కుల కోసం శాంతియుతంగా ఉద్యమిస్తుంటే అక్రమ అరెస్టు చేసి కేసులు బనాయించడం సిగ్గుచేటని అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి నిరసన వ్యక్తంచేశారు. కొడంగల్‌లో అమె మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ సమస్యలపై ప్రీప్రైమరీ తీసుకురావడంతో అంగన్‌వాడీల ఉద్యోగాలు పోతాయని తొటి కార్మికులు వస్తున్నారని ఈ విధానాన్ని వెనక్కు తీసుకోవాలని మిగితా డిమాండ్ల పరిష్కారం చేయాలని కోరుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో మంత్రుల ఇండ్ల ముట్టడి పిలుపులో భాగంగా సీఎం ఇంటిని ముట్టడించటానికి వెళ్తుంటే పోలీసులు మధ్యలోనే అడ్డుకొని తమ పట్ల అసభ్యంగా ప్రవరించారని ఆరోపించారు. చట్టాన్ని తుంగలో తొక్కి ఇష్టానుసారంగా వ్యవహరించారన్నారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకపోగా తమపై కేసులు నమోదు చేయడం దారుణమన్నారు మిగతా 2లో

## వరద తగ్గినా బురదేనా!

**ఘట్‌కేసర్ మున్సిపాల్టీలో అధికారుల నిర్లక్ష్య ఫలితం**
**ప్రమాదాల బారిన వాహనచోదకులు**
**శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్**

**ఘట్‌కేసర్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** వర్షాలు తగ్గుముఖం పట్టినా ఘట్‌కేసర్ మున్సిపల్ అవుషాపూర్‌లో డ్రైనేజీ పొంగిపొర్లుతూనే ఉంది. భారీవర్షాలకు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్థంగా తయారై మురికి రోడ్లపై పారుతోంది. జాతీయరహదారి సర్వీస్‌రోడ్డుపై డ్రైనేజీ నీరంతా పొంగి వస్తూ రోడ్డంతా నీటితో నిండిపోయింది. అండర్‌పాస్ వద్ద వరదనీరు చేరి గుంతలు ఏర్పడటంతో వాహనదారులు నీటిలో చిక్కుకుంటున్నారు. రహదారికి ఇరువైపులా వరదనీరు పెద్దఎత్తున చేరడంతో స్థానికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. జాతీయరహదారుల, మున్సిపల్‌శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో డ్రైనేజీనీరు రోడ్డుపైనే పారుతున్నది. సర్వీస్‌రోడ్డుపై వరదకు ఏర్పడిన గుంతలతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అండర్‌పాస్‌లో వాహనదారులు ఇటు, అటు వెళ్లడానికి అవకాశం లేకుండా వరదనీరు నిలిచిపోయి ప్రయాణాలకు ఆటంకం కల్గుతోంది. ఎన్‌హెచ్ఏఐ, మున్సిపల్ అధికారులు అవుషాపూర్‌లో సర్వీస్‌రోడ్డుపై డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు
పకడ్బందీ ఏర్పాట్లు
కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశం
2





అసంపూర్తిగా నిలిచిపోయిన కళాక్షేత్రం ఆడిటోరియం పనులు

# కొడిగట్టిన గత వైభవ దీప్తి

**(షాద్‌నగర్-ప్రభాతవార్త)**

కళాక్షేత్రం.. ఒకప్పుడు సాక్షాత్తు పండిత్ జవహర్లాల్ నెహ్రూ ప్రారంభించిన వేదిక.. ఎంతోమంది కళాకారుల ప్రదర్శనలతో కళాభిమానులకు వినోదాన్ని పంచిన ఆడిటోరియం నేడు కళావిహీనంగా మారింది. శిథిలమైన కళాక్షేత్రానికి కొత్త భవనం నిర్మించాలని కళాకారుల విన్నపాలు పట్టించుకునే వారు కనిపించటం లేదు. గత ప్రభుత్వ హయాంలో ఆర్భాటంగా నిర్మాణం ప్రారంభమైనా అర్థాం తరంగా పనులు ఆగిపోయాయి.

పంచాయతీ సమితుల ఏర్పాటులో భాగంగా 1957లో షాద్ నగర్ పట్టణంలో బ్లాక్ ఏర్పాటు జరిగింది. దేశంలో రెండవది, రాష్ట్రంలో మొట్టమొదటి పంచాయతీ ఇక్కడే ఏర్పాటడంతో దీనికి ప్రత్యేకత సంతరించుకుంది. సమితి భవనాన్ని అప్పటి ప్రధానమంత్రి పండిత్ జవహర్లాల్ నెహ్రూ ప్రారంభించారు. అప్పటికే కీలంగా ఉన్న ఇందిరాగాంధీ, పీవీ నరసింహారావుతోపాటు నాటి మాజీ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే సమయంలో సమితి కార్యాలయ ప్రాగణంలో వెనుక భాగాన కళాకారుల కోసం ఓ కళాక్షేత్రాన్ని నిర్మించారు. 90వ దశకం దాకా ఈ కళాక్షేత్రం తన ప్రాభవాన్ని చాటుకుంది. ఎంతోమంది కళాకారులు తమ ప్రదర్శనల ద్వారా స్థానికులను మురిపించి మైమరిపించారు. కాలక్రమంలో కళాక్షేత్రం పూర్తిగా శిథిలమైపోవడంతో దీనిని పునరుద్ధరించాలని కోరుతూ ప్రజాప్రతినిధులపై స్థానికులు ఒత్తిడి పెంచారు. అయినా రెండు దశాబ్దాల పాటు ఎవరు పట్టించుకోలేదు.

తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ చొరవతో నూతన భవనానికి నిధులు మంజూ రయ్యాయి. నిర్మాణ కూడా ప్రారంభమైంది. 20 ఏళ్ల తర్వాత ఎట్టకేలకు కళాక్షేత్రం పూర్వవైభవం సంతరించుకోబోతోందని స్థానికులు ఆనందం వ్యక్తంచేశారు. అయితే భవన నిర్మాణానికి రెండవ విడత నిధులు మంజూరు కాకపోవడంతో పనులు ఆగిపోయాయి. తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ కళాక్షేత్రంపై కళాకారులు, స్థానికులు ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ఎవరూ పట్టించుకోవటంలేదు. గత ప్రభుత్వ హయాంలో కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యానికి వదిలేయడం, మలివిడత నిధులకు ప్రయత్నించకపోవడం, తర్వాత వచ్చిన ప్రభుత్వం అసలు ఈ ఊసే తీసుకురాకపోవడంతో కళాక్షేత్ర పునఃవైభవ అర్థాంతరంగా పని ఆగిపోవడంతో కళాకారులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు.

విరాళాల ద్వారా డబ్బులు వసూలు చేసి కార్యక్రమాలు చేసుకోవాల్సిన పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇకనైనా పాలకులు స్పందించి ఈ కళాక్షేత్రాన్ని బాగు చేయాలని కోరుతున్నారు.

# వైభవంగా సాగుతున్న దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు



దేవాలయంలో పూజలు చేస్తున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలిశ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుర్కా

**ఆమనగల్లు, సెప్టెంబర్29,ప్రభాతవార్త:** దసర పండుగ పురస్కరించుకుని ప్రారంభమైన శ్రీదేవిశరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం నాటికి ఎనిమిదవ రోజుకు చేరుకున్నాయి. ఆమనగల్లు పట్టణంతోపాటు పలు గ్రామాల్లో భక్తులు దేవినవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. నిర్వాహకులు అమ్మవారిని నిత్యం ఒక అవతారంలో అలంకరించుకుని ప్రత్యేక పూజలు చేస్తున్నారు. పట్టణంలోని శ్రీకన్యకపరమేశ్వరి ఆలయంలో ఉత్స వాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. శ్రీకన్యకపరమేశ్వరి ఆలయంలో జరుగుతున్న నవరాత్రి ఉత్సవాల సంధర్బంగా ప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు, హోమాలతో అమ్మవారి నామస్మరణ పరిసరాలు మారుమ్రోగుతున్నాయి. అమ్మవారిని శ్రీసరస్వతి దేవిగా అలంకరించి పూజలు చేశారు. ఆలయ అభివృద్ధి కమిటి అధ్యక్షుడు వీరబొమ్మ రాంమోహన్‌గుప్త ఉత్సవాలను పర్యవేక్షిస్తూ ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలకు పట్టణ భక్తులతోపాటు వివిధ ప్రాంతాల నుండి తరలిరావడంతో ఆలయ పరిసరాలు రద్దీగా దర్శనమిచ్చింది. కార్యక్రమంలో శ్రీకన్యకపరమేశ్వరి ఆలయంలో ఆలయ అభివృద్ధి కమిటి అధ్యక్షుడు వీరబొమ్మ రాంమోహన్‌గుప్త, ప్రధాన కార్యదర్శి బికుమాండ్ల నర్సింహ, ప్రతినిధులు బికుమాండ్ల డాక్టర్ శ్రీనివాస్, మెండెం చంద్ర శేఖర్‌గుప్త, నటరాజ్‌యాదయ్యగుప్త, ఆనంద్, కండె లింగయ్య, మేడిశెట్టి శ్రీధర్, కండె సుమన్ తదితరులు ఉన్నారు.

## మార్కండేయదేవాలయంలో.....

పట్టణ సమీపంలోని శ్రీ భక్తమార్కేండేయ దేవాలయంలో జరుగుతున్న దేవిశరన్నవరాత్రి ఉత్సవాలకు సోమవారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్‌యాదవ్, సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మినర్సింహ్మారెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై దుర్గామాతను దర్శించుకున్నారు. గోలి శ్రీనివాస్‌రెడ్డి, జైపాల్‌యాదవ్, లక్ష్మినర్సింహ్మారెడ్డిలకు ఉత్సవ కమిటి సభ్యులతో కలిసి ఆలయ అభివృద్ధి కమిటి అధ్యక్షులు ఎంగలి బాలకృష్ణ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయ విశిష్టతలను, జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అధ్యక్షుడు ఎంగలి బాలకృష్ణ వివరించారు. పూజలఅనంతరం ముఖ్య అతిథులను ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటి సభ్యులు ఎంగలి బాలకృష్ణ, దోర్నాల ఈశ్వరయ్య, అప్పం శ్రీను, భీవనపల్లి దుర్గయ్య, గుద్దేటి మహేశ్, చెరుకు రవి, ఎంగలి యాదగిరి, గాజుల శ్రీను, ఎంగలి ప్రసాద్, అవ్వారి శివలింగం, గాజుల సత్తిరాములు, గుద్దేటి శివ, బావండ్ల శంకర్, బావండ్ల రమేశ్, ఎంగలి రఘు, పాలాది శ్రీను, ముఖ్య అతిథుల వెంట బిఆర్ఎస్ నాయకులు పత్యానాయక్, రమేశ్‌నాయక్, సోనశ్రీనునాయక్, రామకృష్ణ, తదితరులు ఉన్నారు.

## దుర్గామాత అనుగ్రహంతో ఆటంకాలు తొలగాలి

ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్‌రెడ్డి

**షాద్‌నగర్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** దుర్గామాత అనుగ్రహంతో ప్రజలందరి ఆటంకాలు తొలిగి మంచి జరగాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని కోటమైసమ్మ ఆలయంలో దుర్గామాతకు నిర్వహించిన ప్రత్యేక పూజ మరియు అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. అలాగే దేవునిపల్లిలో అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజలో ఎమ్మెల్సి నవీన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం బీఆర్ఎస్ కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, జగన్ మోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ జూపల్లి శంకర్, కానుగు అనంతయ్య, ప్రేమలత యుగేందర్, అల్లోళ్ల శ్రీనివాస్ గౌడ్, పిల్లి శేఖర్, మామిడిపల్లి ఎంపిటిసి కట్న మాదవి రవీందర్, కిషన్ నగర్ మాజీ ఎంపిటిసి శివరాజ్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు చెరుకు శివ, జయంత్ రెడ్డి, చించొడ్ గ్రామ అధ్యక్షులు బాలరాజ్, రైతు కాలనీ నాయకులు మల్లేష్‌గౌడ్, సంపత్, సాయి, శివ, కార్తీక్ గౌడ్, నవీన్, దినేష్ సాగర్ దేవునిపల్లి గ్రామ నాయకులు ప్రశాంత్, మల్లేష్ యాదవ్, కుర్వ కుమార్, సురేష్, యాదయ్య, రాకేష్, ఈశ్వర్, సుమన్ ఆంజనేయులు, ప్రవీణ్ చారి తదితరులు పాల్గొన్నారు.



శ్రీకన్యకపరమేశ్వరి ఆలయంలో హోమం చేస్తున్న భక్తులు

## శ్రీగాయిత్రీ మహా క్షేత్రంలో ...

**శామీర్‌పేట, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** తూంకుంటలోని శ్రీగాయిత్రీ మహాక్షేత్రంలో శరన్నవరాత్రి ఉత్సవాలను పుం^స్కరించుకుని అమ్మవారు సరస్వ తిదేవిగా అలంకరణలు జరిగి ప్రత్యేక పూజలు చేశారు. సోమ వారం శామీర్‌పేట మండలంలోని తూంకుంటలోని శ్రీగాయిత్రీ మహా క్షేత్రంలో అమ్మవారు సరస్వతీ దేవిగా భక్తులకు దర్శనంఇచ్చారు. ఆలయ వ్యవస్థాపకులు డాక్టర్ ఎస్‌విఎల్‌ఎన్ మూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తు లు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ కార్యక్రమం లో పలు ప్రాంతాల నుంచి, గ్రా మాల నుంచి భక్తులు పాల్గొన్నా రు. శామీర్‌పేట ఉమ్మడి మండ లంలోని వివిధ గ్రామాల్లో శరన్నవరాత్రి సందర్భంగ ఏర్పాటు చేసిన శ్రీదుర్గా మాత విగ్రహాల మండపాల వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.

## ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలో..

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలో దసరా శ్రీదేవి శరన్నరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారిని నిత్యం వివిధ రూపాలలో అలంకరించి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఎన్‌ఎఫ్‌సీనగర్ రామగిరిపై శ్రీరామకళ్యాణకామేశ్వరీ దేవస్థానంలో అర్చకులు శివకుమార్‌శర్మ మంత్రోచ్చారణాలతో కళ్యాణ కామేశ్వరీ అమ్మవారికి అభిషేకం, అర్చన, మూలమంత్రహోమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు బొక్క ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పూజా, అన్నప్రసాద వితరణ కార్యక్రమాల నిర్వహణ జరుగుతున్నది. సోమవారం అమ్మవారు మహాసరస్వతీదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఎన్‌ఎఫ్‌సీనగర్ విశ్వేశ్వరగిరి క్షేత్రంలో జరుగుతున్న నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం అమ్మవారు శ్రీమహాసరస్వతీదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఇక్కడ ప్రతిరోజు గణపతిపూజ, అభిషేకం, అలంకరణ, శ్రీచక్రార్చన, దేవిహవనం, శ్రీచక్రకుంకుమార్చన, పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం, మంగళహారతి, పవళింపుసేవ నిర్వహిస్తున్నారు. ఎదులాబాద్‌లోని శ్రీభ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి దేవాలయంలో వారం అమ్మవారు సరస్వతీదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఘట్‌కేసర్ గురుకుల్‌లో శ్రీభవాని నవరాత్రి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న నవరాత్రి ఉత్సవాలలో సోమవారం అమ్మవారు శ్రీసరస్వతీదేవి రూపంలో దర్శనమిచ్చారు.

## పండుగలను భక్తి శ్రద్దలతో జరుపుకోవాలి

-రాష్ట్ర పోల్యూష‌న్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి

**చేవెళ్ల, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** పండుగలను భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని రాష్ట్ర పోల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి అన్నారు. సోమవారం మల్కాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాత ను రాష్ట్ర పోల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పోల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి మల్కాపూర్‌లో ప్రతి ఒక్కరు కలిసి మెలిసి భక్తి శ్రద్దలతో పూజలు చేస్తారన్నారు. బేదాభిప్రాయాలు లేకుండా కులాలకు అతీతంగా దర్గామాతను ఏర్పాటు చేసుకోవడం మంచి పరిమాణమన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు కలిసి కట్టుగా పండు గలను చేసుకుంటున్న గ్రామస్తుల స్వాభావం అభినందీయమన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మార్కెట్ కమిటి చైర్మన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మన్ బి.రాములు, చేవెళ్ల మాజీ జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ క్రిష్ణారెడ్డి, మల్కాపూర్ మాజీ ఎంపిటిసి బక్కరెడ్డి రవీందర్‌రెడ్డి, గ్రామస్తులు నరేందర్‌రెడ్డి, శివరాజ్, యాదిరెడ్డి, బక్కరెడ్డి మల్లారెడ్డి ,శ్రీకాంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్‌ఎఫ్‌సీనగర్ శివశంకరీ వేదపీఠంలో



శ్రీసరస్వతి దేవిగా అలంకరణతో ప్రత్యేక పూజలు జరిగిన దృశ్యం

# తీరొక్క పూలతో ..ఆటపాటలతో
# పలు చోట్ల అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

## సిడి తండాలో గిరిజన మహిళల బతుకమ్మ సంబురం

**నందిగామ, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను దేవతగా కొలిచే పండుగ బతుకమ్మ అని సిడి తండా మాజీ సర్పంచ్ జటావత్ రాజునాయక్, ఉమ్మడి రంగాపూర్ మాజీ ఉపసర్పంచ్ గబ్రుచౌహాన్ అన్నారు. సోమవారం నందిగామ మండలం సిడి తండాలో గిరిజన



బతుకమ్మ ఆటపాటల్లో పాల్గొన్న తండా నాయకులు

మహిళలు డిజె సౌండ్ సిస్టం మధ్య బతుకమ్మ ఆటపాటతో అలరించారు. బతుకమ్మ పండుగ ప్రజల మహిళల జీవితాల్లో వెలుగులు నింపాలని వారు కోరుకున్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ఔన్నత్యానికి పథకం పండుగ ప్రతీక అని చెప్పారు. ఆడబిడ్డల ఆత్మగౌరవం పెంచే పండగ అని అభివర్ణిస్తూ దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో తులసి రామ్, పాత్లవత్ లివీబియా, శంకర్ నాయక్, శ్రీను నాయక్, రవి నాయక్, గిరిజన మహిళలు తదితరులు ఉన్నారు.

## మోత్కుపల్లి గ్రామంలో...

**కోట్‌పల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో 'సోమవారం నాడు బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. తీరొక్కపూలతో అందంగా పేర్చిన బతుకమ్మలతో మోత్కు పల్లి కారోబార్ అశోక్ అద్వర్యంలో నిర్వహించిన వేడుకలకు మహిళలు పెద్ద



మోత్కుపల్లిలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మహిళలు

ఎత్తున్న హనుమాన్ మందిరం వద్ద చిన్నారులు మహిళలు పెద్ద ఎత్తున్న తర లివచ్చారు. తెలంగాణ సంస్కృత్తి సంప్రదాయాలకు అద్దంపట్టేలా పాట లు పాడుతూ సందడి చేశారు. ఈసందర్భంగా కారోబార్ అశోక్ మాట్లాడుతూ. బతుకమ్మ పండుగ అంటేనే తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని ప్రతి ఏటా బతుకమ్మ పండుగను ఎంతో ఉత్సహంగా ఘనంగా జరుపుకుంటు న్నామన్నారు, ఇది మన తెలంగాణ సంస్కృతి మనం ఇచ్చే గౌరవానికి నిద ర్శనం అని అన్నారు. ప్రపంచంలో ఎక్కడ ఉన్నా తెలంగాణ ప్రజలు తమ మూలాలను సంస్కృతిని మరిచిపోకుండా ప్రతి ఏడాది ఇలా బతుకమ్మ పండుగ జరుపుకోవడం ఎంతో గర్వించదగ్గ విషయం అనివారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ మండలంలో...

**మేడ్చల్, సెప్టెంబర్ 29. ప్రభాతవార్త :** మేడ్చల్ ఉమ్మడి మండలంలో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మేడ్చల్, గుండ్లపోచంపల్లి, ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఆయా గ్రామాల్లో పెద్ద బతుకమ్మ పేరుతో నిర్వహించిన ఈ ఉత్సవాల్లో మహిళలు పాల్గొని బతుకమ్మ ఆట ఆడారు. ఈ సందర్భంగా బతుకమ్మలను వివిద పూలతో అందంగా పేర్చి గ్రామాల్లోని ప్రధాన కూడలి వద్దకు తీసుకొచ్చి ఊరంతా కలిసి సంబురాలు జరుపుకున్నారు. మహిళలు గౌరవంగా ఏడాది కోసారి జరుకుంటున్న ఈ పండుగను ఉత్సహబరితంగా నిర్వ హించుకున్నారు. రాత్రి వరకు ఉయ్యాలా పాటలు, మైక్‌ల సౌండ్‌లతో ఆడ ఆడి అనంతరం స్థానిక చెరువుల్లో బతుకమ్మను నిమజ్జనం చేసి పోయి రావమ్మ అని సాగనంపారు.



ఎల్లంపేట మున్సిపాలిటీలోని సోమారం గ్రామంలో సద్దుల బతుకమ్మ ఆడుతున్న మహిళలు





మేడ్చల్ కలెక్టరేట్ వద్ద బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్ రాధికగుప్తా, మహిళా అధికారులు, ఉద్యోగులు

## ఆడిపాడిన మేడ్చల్ అదనపు కలెక్టర్ రాధికగుప్తా

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** జిల్లా కలెక్టరేట్ వద్ద బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. దీనిలో జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా పాల్గొని బతుకమ్మకు పూజలు సంబరాల్లో పాల్గొన్నారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో బతుకమ్మ సంబరాలు ఉత్సవాలు ఘనంగ అంగరంగ వైభవంగా నిర్వహించారు. తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి ఆటపాటలతో సంబరాలు ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. బతుకమ్మ ఆటపాటలతో గౌరమ్మను కొలుస్తూ ప్రకృతిని ఆరాధించే పండగ బతుకమ్మ పండుగ అని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా అన్నారు. కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా మహిళా, శిశు, సంక్షేమశాఖ, ఎడి సర్వేఅండ్ ల్యాండ్, జిల్లా ట్రెజరీ శాఖల ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశుసంక్షేమ అధికారి శారద, ఏడి సర్వే అండ్ ల్యాండ్ అధికారి శ్రీనివాసులు, జిల్లా ఇంచార్జి ట్రెజరీ అధికారి హైదర్‌అలీ, మహిళా ఉద్యోగులు, అంగన్‌వాడి టీచర్లు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. పోషణ మాసంకు సంబంధించి ఫౌష్టికాహారం, ప్రీస్కూల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి టీచర్లు తయారు చేసిన మెటీరియల్‌పై ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను జిల్లా అదనపు కలెక్టర్ పరిశీలించారు.



# ప్రజావాణి ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి

-జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్



ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ఫిర్యాదుల ు సత్వరమే పరిష్కరించాలని జిల్లాఅదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 43 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల దరఖాస్తుల ు సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యల ు సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుదీర్, డిఆర్ఓ మంగీలాల్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూములను కాపాడేదిశగా చర్యలు తీసుకోవాలి

..మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** తహసీల్దార్ లాగిన్ ఐడిలో పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సూచించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని విసి హాల్‌లో రెవెన్యూ అంశాలపై ఆయన సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈసందర్భంగ ఆయన మాట్లాడుతూ భూభారతి, ఆర్ఓఆర్, టిజిపాస్ ధరఖాస్తులపై సమీక్ష నిర్వహించటం జరిగిందన్నారు. పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తులను త్వరగా క్లియర్ చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. మండలాల వారీగ పెండింగ్‌కు గల కారణాలను ఆయన అడిగి తెలుసుకుని తగు సూచనలు చేశారు. ప్రభుత్వ భూములను కాపాడేదిశగా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్లకు సూచించారు. అక్రమ నిర్మాణాలను తొలగించాలని తహసీల్దార్లను ఆయన ఆదేశించారు. కుల,నివాస ధృవీకరణ పత్రాల జారీలో జాప్యం లేకుండ చూడాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి, ఆర్డీఓలు ఉపేందర్‌రెడ్డి, శ్యాంప్రకాశ్, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.



ప్రశాంత్‌ను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

## 14 మంది బిజెపి కార్యకర్తలపై కేసు నమోదు

**షాద్‌నగర్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** షాద్ నగర్ పట్టణ బిజెపి కార్యకర్త పసుపుల ప్రశాంత్ పై స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారు. గత శనివారం స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలోకి ఆందోళన చేయడానికి చొచ్చుకెల్లడం, అదేవిధంగా పట్టణంలో ఓల్డ్ హైవే రహదారిపై ఎలాంటి అనుమతి లేకుండా రోడ్డు దిగ్బంధించి ఆందోళన చేపట్టిన విషయంలో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు నెలకొల్పిన దరిమిలా ప్రశాంత్ తో పాటు 14 మందిపై కేసు నమోదు చేశారు. కొందుర్గు మండలం ఎంకిర్యాల గ్రామానికి చెందిన దస్తగిరి లింగం ఇటీవలే ప్రమాదవశాత్తు వాగులో పడి మృతి చెందడంతో శవంతో ప్రశాంత్ మరియు మృతుని కుటుంబ సభ్యులు తదితర గ్రామస్తులతో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కన ఓల్డ్ హైవేపై శవంతో రాస్తారోకో చేశారు. పోలీసులు రాస్తారోకోను భగ్నం చేయడానికి ప్రయత్నించే క్రమంలో ప్రశాంత్ మరికొందరు ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలోకి చొరబడ్డారు. అంతేకాకుండా పోలీసులతో వారు వాగ్వాదానికి దిగారు. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయం వద్ద శనివారం ఉద్విఘ్నత వాతావరణం చోటు చేసుకున్న విషయం పాఠకులకు విధితమే. ఈ సంఘటనపై పోలీసులు అప్రమత్తమై ప్రశాంత్ తో పాటు 14 మంది పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతున్నట్టు స్థానిక పోలీసులు తెలిపారు.

## స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి : ఎమ్మెల్సీ



జెకె టైర్ స్టోర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**షాద్‌నగర్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** యువత ఆర్థికంగా ఎదగాలంటే వ్యాపారం ఒకటే సరైన మార్గమని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని జడ్చెర్ల రోడ్డులో చంద్రకాంత్ ఏర్పాటు చేసిన జెకె టైర్ స్టోర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై, పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, నంధీశ్వర్, కానుగు అనంతయ్య, బీఎస్ సుధీర్, ప్రేమలత యుగంధర్, అల్లోనిపల్లి శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు రఘునాథ్ యాదవ్, యువనాయకులు జయంత్ రెడ్డి, రమేష్ గౌడ్, దినేసాగర్, శివ చారి, నడికుడ సంతోష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# సొంతింటి కల నెరవేర్చినందుకు రుణపడి ఉంటాం



లబ్దిదారులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే

**పెద్దేముల్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలం మంబాపూర్‌గ్రామంలో నూతనంగా నిర్మించిన సునితబాల్‌రాజ్ ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశానికితాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనో హర్‌రెడ్డి హాజరై పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారులు మాట్లాడుతూ తమ సొంతింటి కలను నేరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల సంతృప్తి వ్యక్తంచేస్తు సిఎం రేవంత్‌రెడ్డికి, ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డికి ఎల్లప్పుడు రుణపడి ఉంటామని అన్నారు. అనంతరం లబ్దిదారులతో కలిసి ఎమ్మెల్యే భోజనం చేశారు. గృహప్రవేశానికి హాజరైన వారిలో కోటపల్లి మార్కెట్ కమిటి చైర్మెన్ అంజయ్య, వైస్ చైర్మెన్ఎస్.నారాయన్‌రెడ్డి, డిఎల్‌డిఏ మాజీ చైర్మెన్ పి.నారాయన్‌రెడ్డి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కొండపురం గోపాల్, జిల్లా ఉపాధ్యాక్షులు ఎల్లారెడ్డి, సీనియర్ నాయకులు జితేందర్‌రెడ్డి, కొమ్ము గోపాల్‌రెడ్డి, ఉప్పరి మల్లేశం, కందనెల్లి మధుసుధన్‌రెడ్డి, కిరణ్, నసీర్, హరిసూధన్‌రెడ్డి, జనగాం విజయకుమార్, క్రిష్ణరెడ్డి,బుద్దారం వెంకటయ్య, రాము నాయక్, కోహీర్ రవి,పి.ప్రకాశం,యువనాయకులు రుద్రారంమహిపాల్‌రెడ్డి, ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, మైపూస్, హర్షవర్ధన్‌రెడ్డి, పీటర్ యాదప్ప, ఇందూరు మహేష్, గోపాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గౌరారం పాఠశాలకు అరుదైన గౌరవం

**ఆమనగల్లు,సెప్టెంబరు 29, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామపంచాయతి పరిధిలోని గౌరారం ప్రభుత్వ పాఠశాలకు ఈఎడ్యూస్-ఈమ్యాగజైన్ పుస్తకంలో చోటు లభించిందని మండల విద్యాధికారి పాండు తెలిపారు. రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలోని స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్(ఎస్‌సిఈఆర్‌టి) వారు ఈఎడ్యూస్-ఈమ్యాగజైన్‌ను నిర్వహిస్తున్నారని, దీనిలో చోటు లభించడం చాలా అరుదుగా జరుగుతుందని ఆయన వివరించారు. భార్య దివ్య మద్దతుతో ఉపాధ్యాయుడు శ్రీనివాసచారి చేసిన కృషిని కొనియాడుతూ మూతపడిన గౌరారం పాఠశాల పునఃప్రారంభానికి జీరో అడ్మిషన్‌తో ప్రారంభించిన పాఠశాల నేడు డిజిటల్ వినియోగంతో ప్రజల ఆదరణ పొందుతున్న విధానాన్ని ఈఎడ్యూస్‌లో ప్రచురించారని చెప్పారు. ఈమ్యాగజైన్‌లో ప్రచురణ పొందితే రాష్ట్రస్థాయిలో ప్రచారం పొందుతుందన్నారు. గౌరారం పాఠశాల సాధించిన ఘనత నేడు అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఆదర్శంగా నిలిచిందని ఎంఈఓ పాండు హర్షం వ్యక్తం చేశారు.

# పంజాబ్ మాజీ ఉప ముఖ్యమంత్రికి ఘనస్వాగతం

**నందిగామ, సెప్టెంబరు 28, ప్రభాతవార్త :** నందిగామ మండలంలోని చాకలిదానిగుట్ట తండ ముఖ ద్వారంలోసోమవారం పంజాబ్ మాజీ ఉప ముఖ్యమంత్రి, ప్రస్తుత రాజస్థాన్ ఏఐసీసీ ఇంచార్జ్, లోక్ సభ సభ్యులు సుఖ్జిందర్ సింగ్ రంధావాకు షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధ్వర్యంలో గిరిజన నాయకులు పూలబోకే ఇచ్చి స్వాగతం పలికారు. మాజీ ఉప ముఖ్యమంత్రి తండాకు చేరుకోగానే భారీ క్రేన్ సాయంతో గజమాల వేసి స్వాగతించారు. పార్టీ జెండా ఎగురవేసిన అనంతరం గిరిజన మహిళలతో కలిసి బతుకమ్మ ఆటపాటలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్, మాజీ సర్పంచ్ జటావత్ రాజునాయక్, ఉమ్మడి రంగాపూర్ మాజీ ఉప సర్పంచ్ ముడావత్ గబ్రు, కాంగ్రెస్ నాయకులు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, కుమార్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, తులసి రామ్, పాత్లవత్ శ్రీను నాయక్, రూప్ సింగ్, పసుల బుచ్చయ్య, చందర్, పి.శంకర్ నాయక్, ఆవుల శివశంకర్, మంకాల శ్రీశైలం, సి ప్రభు, సీతారాం, రవీందర్ నాయక్, ఆకుల జ్ఞానేశ్వర్, నవపేట్ రవీందర్ గౌడ్, విగ్నేష్ రెడ్డి, పర్వతాలు , సుక్య నాయక్, జింకల జంగయ్య, రాధాకృష్ణ, నాగేందర్, మహేష్, తదితరులు ఉన్నారు.



సిడి తండా వద్ద పంజాబ్ మాజీ ఉప ముఖ్యమంత్రికి క్రేన్ సాయంతో గజమాల వేస్తున్న దృశ్యం

## టీం ఇండియా గెలుపు పట్ల హర్షం

**నందిగామ, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :** ఆసియా కప్ ఫైనల్లో టీమిండియా చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్ జట్టుపై 5 వికెట్ల తేడాతో గెలుపొందడం పట్ల నందిగామ కు చెందిన.పలువురు క్రికెట్ అభిమానులు టీమిండియా జట్టుకు శుభాకాంక్షలు తెలిపారు. జయహో భారత్ అంటూ హర్షించారు. జిల్లెల్ల జనార్దన్ రెడ్డి, దామోదర్ రెడ్డి, తాండ్ర గోపాల్ రెడ్డి, వంకాయల రామన్న, అడ్వకేట్ విక్రమ్ శర్మ, విక్టరీ స్పోర్ట్స్ క్లబ్ మేనేజర్ లు ఆర్ రఘునందన్ రెడ్డి, బి కృష్ణ యాదవ్, బి లింగం, బి ప్రవీణ్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**కేశంపేట సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన నాగుల పున్నమ్మ సోమవారం ఆకస్మికంగా మృతి చెందింది. గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ జడ్పిటిసి పల్లె నర్సింగ్‌రావు మృతురాలి కుటుంబ సభ్యులకు అంత్యక్రియల నిమిత్తం రూ.5000 వేలను ఆర్థిక సహాయంగా అందజేశారు. గొప్ప మనసుతో ఆర్థిక సహాయాన్ని అందించినపల్లె నర్సింగరావుకు మృతురాలి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ల మహేష్, నాగుల నవీన్, నాగుల నరసింహ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# 100 మంది చిన్నారులకు వైద్య పరీక్షలు



వైద్య శిబిరంలో పాల్గొన్న డాక్టర్లు,ఎన్ఎంలు

**కొత్తూరు, సెప్టెంబరు 29, ప్రభాతవార్త;** గ్రామీణుల ఆరోగ్య రక్షణకు ముందడుగు గూడూరులో ఎస్ఎన్ఎస్‌పిహెచ్ వైద్య శిబిరం. కొత్తూరు మండలంలోని గూడూరు గ్రామంలో ఏఎం సెంటర్‌లో జాతీయ ఆరోగ్య కార్యక్రమం (ఎస్ఎన్ఎస్‌పిహెచ్)లో భాగంగా సోమవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పిల్లల వైద్య నిపుణులు డా. కృష్ణ, కోతూర్ వైద్యాధికారి డా. దీప్తి, ఎం ఎల్ హెచ్ పి ఎస్ లు డా. సరిత, డా. ఉదయ్ కిరణ్, సిహెచ్ఓ నాగేశ్, సూపర్వైజర్ అనసూయ, ఎఎన్ఎంలు లక్ష్మీ, సుమిత్రతో పాటు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ శిబిరంలో పిల్లల వైద్య నిపుణుడు డా. కృష్ణ 100 మంది రోగులను పరిశీలించారు. అందులో కొంతమంది పిల్లల క్లిష్టమైన కేసులను నిలోఫర్ ఆసుపత్రికి రిఫర్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని, చిన్నపిల్లల్లో కనిపించే వ్యాధులను నిర్లక్ష్యం చేయకూడదని, సమయానికి వైద్యుల వద్ద చూపించుకోవడం ద్వారా తీవ్రమయ్యే సమస్యలను నివారించవచ్చని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## సామాజిక సేవలో ముందుకు సాగుతున్న కెపి

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** జర్నలిస్టుల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేయాలని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ జర్నలిస్టు కేపీని కోరారు. షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ ఎండి ఖాజాపాషా (కేపీ) తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కౌన్సిల్‌కు ఎన్నికైన నేపథ్యంలో సోమవారం స్థానిక ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో ఆయనను అభినందించి శాలువా కప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టు నాయకుడిగా ఇంతింతై ఎదుగుతూ, మరోవైపు సామాజిక సేవలో కూడా ఉత్సాహంగా ముందుకు సాగుతూ కెపి సర్వత్రా ప్రశంసలు పొందుతున్నారని అభినందించారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని కోరారు. జర్నలిస్టులకు నిరంతరం అండగా ఉండాలని అన్నారు. తాను కూడా జర్నలిస్టులకు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తానని ఈ సందర్భంగా వెల్లడించారు. గిరిజన ఆదివాసి కోఆర్డినేటర్ పి. రఘు, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగా నరసింహా యాదవ్, వెల్జర్ల సీనియర్ నాయకులు వాడియాల నరసింహారెడ్డి, పట్టణ సీనియర్ నాయకులు అగ్గనూరు బస్వం, మైనార్టీ నాయకులు జమ్రుద్ ఖాన్, దళిత సంఘం నాయకులు జంగారి రవి, యువ నాయకులు జెట్టా మహేందర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తలకొండపల్లి మాజీ ఎంపిపికి నేతల పరామర్శ

**తలకొండపల్లి, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** తలకొండపల్లి మాజీ ఎంపీపీ దప్పు రఘురాములు మాతృమూర్తి దప్పు సాయమ్మ(85) సోమవారం మృతి చెందారు. మండల పరిధిలోని వెంకట్రావుపేట్ గ్రామానికి చెందిన రఘు రాములు మాతృమూర్తి సాయమ్మ అనారోగ్యానికి గురై మృతి చెండంతో పలువురు నాయకులు రఘురాములును పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు వెంకటరెడ్డి, మాజీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, అంబేద్కర్ సంగం రాష్ట్ర నాయకులు జి. సుధాకర్, మాజీ మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు దశరథ్ నాయక్, మాజీ సర్పంచులు పెరుమల లలిత జ్యోతయ్య, యాదయ్య, హైమావతి రమేష్, రఘుపతి, పడకల్ మాజీ ఎంపిటిసి జోగు రమేష్, జర్నలిస్ట్ సంఘం ఆమనగల్ బ్లాక్ అధ్యక్షులు డి శంకర్, జర్నలిస్ట్ నాయకులు విష్ణు వెంకట్ రెడ్డి, శ్రీను, తిరుపతి ,మహేష్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు దేవిడ్, రేన్ రెడ్డి, రవీందర్ యాదవ్, అజీమ్ ,సురేందర్, సిపిఎం నాయకులు కానుగుల వెంకటయ్య, దుబ్బ చెన్నయ్య, శివశంకర్, సంపత్ తదితరులు ఆమె అంత్యక్రియలో పాల్గొన్నారు.



# సంపత్‌కుమార్ సేవలు ప్రశంసనీయం

మేడ్చల్ జిల్లా పరిషత్ సిఇఓ కాంతమ్మ

**శామీర్‌పేట, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :** శామీర్‌పేట మండల ఇన్‌చార్జి ఎంపిడిఓ, జిల్లా పరిషత్ సూపరిండెంట్ ఎం.సంపత్‌కుమార్ ప్రభుత్వ ఉద్యోగిగా అందించిన సేవలు ప్రశంసనీయమని, శేషజీవితంలోనూ సమాజానికి మరిన్ని సేవలు అందించాలని మేడ్చల్ జిల్లా పరిషత్ సిఇఓ జి.కాంతమ్మ పేర్కొన్నారు. సోమవారం శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయ సమావేశ హాల్‌లో మండల ఇన్‌చార్జి ఎంపిడిఓ,జిల్లా పరిషత్ సూపరిండెంట్ ఎం.సంపత్‌కుమార్ పదవీ విరమణ సభ జరిగింది. ఈ సందర్భంగ ఆమె ముఖ్య అథితిగా విచ్చేసి పదవీ విరమణ చేసిన ఎం.సంపత్ కుమార్‌ను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సిఇఓ కాంతమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగంలో పదవీ విరమణ సర్వసాధారణమని, ఏళ్ల తరబడిగా తన విధులు నిర్వహించి ఉత్తమ సేవలు అందించి ప్రజల్లో ఉద్యోగుల్లోనూ మంచి గుర్తింపును పొందటం అభినందనీయమని అన్నారు. పదవీ విరమణ పొందినందున శేషజీవితంలో ఎలాంటి ఒత్తిడులకు గురికాకుండ తన జీవనం సాగించాలని, ఖాళీగా ఉన్న సమయంలో సమాజ సేవకు కూడ దోహదపడాలని ఆమె సూచించారు. పదవీ విరమణ పొందిన ఇన్‌చార్జి ఎంపిడిఓ,జిల్లా పరిషత్ సూపరిండెంట్ ఎం.సంపత్‌కుమార్ మా ట్లాడుతూ విధి నిర్వాహణలో తనకు సహకరించిన ఉద్యోగు లందరికి, ప్రతి ఒక్కరికి దన్యవాదాలు తెలియజేశారు. కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతోనూ,తోటి ఉద్యోగుల సహకారంతోనూ ఉత్సాహంగ తన విధులను నిర్వహించగలిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇఓ నీరజ, శామీర్‌పేట మాజీ ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, జిల్లా పిఆర్ ఈఈ శేఖర్, ఎంసిపల్లి మండల ఇన్‌చార్జి ఎంపిడిఓ రాజరత్నం, శామీర్‌పేట మండల పరిషత్ సిబ్బంది, పలువురు పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు పలువురు నాయకులు, పాత్రికేయులు పలువురు పాల్గొని ఆయనను సన్మానించి సత్కరించారు.



సంపత్‌కుమార్‌ను సన్మానిస్తున్న జెడ్పీ సిఇఓ జి.కాంతమ్మ

# హృదయం పదిలం సుమా..

రన్ ఫర్ హెల్తీ హార్ట్‌లో డాక్టర్ జయప్రసాద్ సూచన



రన్ ఫర్ హెల్తీ హార్ట్‌లో పాల్గొన్న ప్రముఖులు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :** హృదయం పదికాలాల పాటు పదిలంగా ఉండాలంటే ఆరోగ్య నియమాలు పాటించాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ జయప్రసాద్ అన్నారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా సోమవారం తాండూరు పట్టణంలో రన్ ఫర్ హెల్తీ హార్ట్ కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ కూడలి నుంచి సాయితరుణ్ ఆసుపత్రి వరకు జరిగిన రన్ అనంతరం వివిధ వర్గాల ప్రముఖులనుద్దేశించి ఆయన మాట్లాడారు. మంచి ఆహారపు అలవాట్లతో పాటు శారీరక వ్యాయామం ఎంతో అవసరమని గుర్తు చేశారు. బీపీ, షుగర్ ఉన్నవారు తగిన జాగ్రత్తలు తీసుకుంటే గుండె రోగాల ముప్పు నుంచి బయట పడవచ్చని సూచించారు. కల్తీ నూనెలు, మసాలా ఫుడ్‌ను దూరం చేయాలన్నారు. తాజా కూరగాయలు, ఆకు కూరలు, పండ్లు రోజువారీ ఆహారంలో తీసుకోవాలని ఆయన తెలిపారు. ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆయన సూచించారు. సకాలంలో మెరుగైన వైద్యం తీసు కోవడం వల్ల ప్రాణాలు కాపాడుకోవచ్చని వివరించారు. కార్యక్రమంలో యువ జాగృతి నేత పర్యాద రామకృష్ణ, టీజేఏసీ నేత సాంబూరు సోమశేఖర్, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు శరణుబసప్ప, గ్లెన్‌మార్క్ కంపెనీ ప్రతినిధులు వేణుమాధవ్, విశ్వనాథ్‌రెడ్డి, బీజేపీ అధ్యక్షుడు నాగారం మల్లేశం, పతంజలి యోగా శిక్షకుడు ప్రవీణ్, మహిళ అథ్లెట్ మంకాల సంతోష పాల్గొన్నారు.

## మహిళకు సన్‌రైజ్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థికసాయం

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో పేదమహిళలకు సన్‌రైజ్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థికసాయం అందించింది. పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో స్వీపర్ దాసరి శివమ్మకు సన్‌రైజజ్ ట్రస్ట్ సభ్యులు రూ.20 వేల చెక్కును అందజేశారు. ఇటీవల ఆమె భర్త చనిపోగా కుటుంబపోషణ ఇబ్బందిగా మరడంతో ప్రెస్‌క్లబ్ సభ్యులు విజ్ఞప్తి మేరకు ట్రస్ట్ నుంచి రూ.20 వేలు చెక్కు మంజూరు చేయగా టీయూడబ్ల్యుజే మేడ్చల్ జిల్లా ప్రధానకార్యదర్శి దొంతుల వెంకట్‌రాంరెడ్డి, ట్రస్ట్ అధ్యక్షులు వై.సుందర్‌రావు, టీయూడబ్ల్యుజే జిల్లా సంయుక్త కార్యదర్శి వి.గోవింద్‌రాజ్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కె.నర్సింహ్మా, ప్రెస్‌క్లబ్, సన్‌రైజ్ ట్రస్టు సభ్యుల చేతుల మీదుగా శివమ్మకు చెక్కును అందజేశారు.



## గోదారంగమన్నార్‌స్వామికి ఊంజల్‌సేవ, దీపోత్సవం

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లోని శ్రీగోదాసమేత రంగమన్నార్‌నాయకస్వామి దేవస్థానంలో ఊంజిల్‌సేవ, దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. గరుడాద్రిక్షేత్రంగా పేరొందిన ఆలయంలో తిరుమలలో శ్రీవెంకటేశ్వరస్వామికి జరుగుతున్న విధంగా గోదాసమేత మన్నారు రంగనాయకస్వామికి కూడా ఊంజిల్ సేవలు నిర్వహించారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు తిరువడందం పొరెత్తి వంశీయుల ధర్మకర్త పవనాచార్యుల బృందం వేదమంత్రోచ్చారణాల మధ్య ప్రత్యేక పూజలు చేశారు. స్వామికి ధర్మకర్తలు, భక్తులు దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తులకు తీర్థ, ప్రసాదాల వితరణ చేశారు.